

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - కడప

ఈ నెల 13వ తేదీన మూలవంక సబ్ స్టేషన్లలో మరమ్మతుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని ప్రజలు, విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని కడప రూరల్ సబ్ డివిజనల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.కృష్ణదేవ గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. 13వ తేదీన 132 కెవి మూలవంక సబ్ స్టేషన్‌లలో మరమ్మతుల కారణంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు చింతకొమ్మదిన్నె మండలం పరిధిలోను మూలవంక, చిన్నకాంపల్లి, నాగిరెడ్డిపల్లి, రిమ్స్, ఐటి పార్కు, గొర్లపల్లి, దర్బార్‌పేట, తెలుగు గంగ కాలనీ మరియు కృష్ణాపురం సబ్ స్టేషన్ల పరిధిలోని వినియోగదారులకు విద్యుత్ అంతరాయం ఏర్పడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అంతరాయానికి సహకరించాలని కోరారు.

'ఉక్కు' సంకల్పానికి 'ఏచూరి' ఊతం

- సిపిఎం ప్రధాన కార్యదర్శి మృతి పట్ల దిగ్భ్రాంతి
- జిల్లాకు మూడు సార్లు వచ్చారు
- కడప ఎన్ఆర్‌సి ఉద్యమానికి ప్రోత్సాహం
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరు





2017 డిసెంబర్ 13వ తేదీన కడప జిల్లా పరిషత్ ప్రాంగణంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ సాధన కోసం నిర్వహించిన బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి స్వాగతం పలుకుతున్న రాష్ట్ర, జిల్లా నాయకత్వం (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి(72) కన్నుమూశారు. ఆయన మృతి పట్ల జిల్లాలో వామపక్ష నాయకులు, అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నారు. శ్వాసకోస, ఇతర ఆరోగ్య సమస్యలతో ఢిల్లీలోని ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో ఆయన చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఊపిరితిత్తులకు సంబంధించిన ఇన్ఫెక్షన్‌తో ఏచూరి ఆగస్టు 19న ఎయిమ్స్‌లో చేరారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరుతూ ఉక్కు సాధన కమిటీ తలపెట్టిన ఉక్కు ఉద్యమానికి సీతారాం ఏచూరి ఊతమిచ్చారు. ఏచూరికి జిల్లా ఉద్యమాలతో కలిగిన అనుబంధాన్ని ఓ సారి అవలోకన చేసుకుందాం. ఏచూరి కడప జిల్లాకు మూడు పర్యాయాలు వచ్చారు. 2017 డిసెంబర్ 13న కడప జిల్లా పరిషత్ ప్రాంగణంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించిన సంగతి తెలిసిందే. 2014లో రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న హామీని అమలు చేయడంలో కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని అప్పటి టిడిపి సర్కారు చేస్తున్న ద్రోహాన్ని నిరసిస్తూ ప్రసంగించడం ఆకట్టుకుంది. 2014 నుంచి 2017 వరకు జిల్లా, రాష్ట్ర స్థాయి ఉద్యమానికి పరిమితమైన ఉక్కు ఉద్యమం ఒక్కసారిగా జాతీయ స్థాయి ఉద్యమంగా మార్చడంలో సఫలీకృతులు కావడం జిల్లా ప్రజల ప్రశంసలను అందుకుంది. ఈ సందర్భంగా ఆయన బహిరంగసభను ఉద్దేశించి ప్రసంగించారు. విశాఖ ఉక్కు స్ఫూర్తితో కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయడానికి సంబందించి ప్రత్యేక ఉద్యమ ప్రణాళికను సిద్ధం చేశామని దిశానిర్దేశం చేయడం ఉత్సాహపరిచింది. అప్పటి కేంద్రలోని బిజెపి, రాష్ట్రంలోని టిడిపి ప్రభుత్వాల తీరును పరిశీలిస్తే వాగ్ధానాల అమలు ఒట్టి మాటేనని చెప్పారు. పార్లమెంటు లోపల, వెలుపలా ఒత్తిడి తేవాల్సిన అవసరాన్ని ఉద్ఘాటించారు. పాలకులను అడుక్కుంటే వాగ్దానాలను అమలు చేయబోరని, ఉద్యమిస్తేనే సాకారమవుతాయని పిలుపునిచ్చారు. 2020 మార్చి ఏడవ తేదీన కడప నగరంలోని మున్సిపల్ మైదానంలో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఆర్‌సి ఉద్యమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కేంద్రంలోని బిజెపి తీసుకొచ్చిన వివక్షపూరిత ఎన్ఆర్‌సి చట్టాలను తూర్పారబట్టారు. చట్టాలు అందరికీ ఒకే విధంగా ఉండాలని, హిందూ, ముస్లిమ్, క్రిస్టియన్ సహా ఇతర సమూహాలకు ఒక్కో రకంగా ఉంటే వాటిని చట్టాలు అనలేమని గుర్తు చేశారు. ఇటువంటి వివక్షపూరిత రాజకీయాలను నిరసించారు. ఇటువంటి విభజన శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అభ్యుదయ శక్తులు వివక్షా పూరిత రాజకీయాలను ఎండగట్టాలని దిశానిర్దేశం చేశారు. 2010 డిసెంబర్‌లో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరై బహిరంగ సభను ఉత్తేజపూరితంగా ప్రసంగించారు. ఎస్ఎఫ్ఐ మాజీ కార్యదర్శి కూడా కావడంతో ఆయన ప్రసంగం యువతను ఉర్రూతలూచించింది. ఏదేమైనా సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కడప జిల్లా ప్రజలు కష్టాలు, పోరాటాల్లో ఉన్నప్పుడల్లా తాను ఉన్నానంటూ అండగా నిలుస్తూ ప్రోత్సాహించడం ఎంతైనా గుర్తుంచుకోదగిన తీపిగుర్తుగా పేర్కొనొచ్చనడంలో సందేహం లేదు.







నల్ల చట్టాలకు వ్యతిరేకంగా కడపలో నిర్వహించిన సభలో నినాదాలు చేస్తున్న సీతారాం ఏచూరి, డి.రాజా, ఉక్కు బహిరంగ సభలో మాట్లాడుతున్న ఏచూరి, ఏచూరికి స్వాగతం పలుకుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు (ఫైల్ ఫొటోలు)

'ఏచూరి' మరణం సిపిఎంకు పూడ్చలేని లోటు

ప్రజాశక్తి-కడప అర్బన్/జమ్మలమడుగు రూరల్/ప్రొద్దుటూరు

సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం పార్టీకి పూడ్చలేని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ అన్నారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. జిల్లా కార్యాలయంలో ఎర్రజెండాను అవనతం చేశారు. ఈ ఆయన మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణించటం సిపిఎంకు పూర్చలేని లోటు ఏర్పడిందని తెలిపారు. మతతత్వాన్ని పార్లమెంటులో గీటుగా ఎదుర్కొన్న ఏచూరి భారతదేశ ప్రజాస్వామ్య, లౌకిక, గణతంత్ర, సోషలిస్టు రాజ్యాంగాన్ని కాపాడటానికి ఆయన అహర్నిశలు కురిచేసారని వారని కొనియాడారు. భారతదేశంలో కార్పొరేట్ల దోపిడీకి సహకరిస్తున్న ప్రభుత్వాల విధానాలను చట్టసభల్లో బయట తూర్పాడబట్టి ప్రజలను చైతన్యవంతం చేయడంలో ప్రముఖ పాత్ర వహించిన మార్క్సిస్టు మేధావిగా గుర్తింపు పొందారని కొనియాడారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి ఎ.రామ్మోహన్, జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాసులురెడ్డి, బి.దస్తగిరిరెడ్డి, నగర కమిటీ సభ్యులు చంద్రరెడ్డి, సిఐటియు నాయకులు స్టీఫెన్, నారాయణరెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాహుల్, రవి, రామకృష్ణారెడ్డి, మాధవరెడ్డి, కుమారర్ స్వామి, రఘు పాల్గొన్నారు.

ఏచూరి మరణం దిగ్భ్రాంతికి గురిచేసింది

ఏచూరి మరణం సిపిఎంకే గాక మొత్తం వామపక్ష ఉద్యమానికి తీవ్రమైన నష్టం వాటిల్లిందని పూర్వపు జిల్లా కార్యదర్శి బి.నారాయణ అన్నారు. కడప జిల్లా ఉద్యమంతో ప్రత్యక్ష సంబందాలు కలిగి ఉన్నారన్నారు. ఏచూరి కడప ఉక్కు ఉద్యమం, ఎన్ఆర్‌సి ఉద్యమాలలో ప్రత్యక్షంగా పాల్గొన్నారని పేర్కొన్నారు. నిరంతరం కార్మిక, కర్షక, మధ్య తరగతి ప్రజల పక్షాన వినిపించే గొంతుక మూగపోయిందని తెలిపారు. ఆయన మరణానికి సంతాపాన్ని తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.



ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

సీతారాం ఏచూరి మృతికి పలువురి సంతాపం

సీతారాం ఏచూరి అకాల మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, బీమా ఉద్యోగుల సంఘం కడప డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎ.రఘునాథ్‌రెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్, ప్రొద్దుటూరు పట్టణ కార్యదర్శి సత్యనారాయణ వేర్వేరు ప్రకటనల్లో తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. దేశంలోనే కాక, ప్రపంచవ్యాప్తంగా మన్ననలు పొందిన, భారత రాజకీయాల్లో అరుదైన పాత్ర పోషించిన, సెక్యులర్ రాజకీయాలకు, సంకీర్ణ రాజకీయాలకు అనితర సాధ్యమైన తోడ్పాటును అందించిన, కార్మికోద్యమాలకు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు అహరహం శ్రమించిన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నామన్నారు. విద్యార్థి యువజన శ్రామిక మహిళ తాడిత పీడిత ప్రజల ప్రజల పక్షాన నిలబడి నిర్బంధాలను లెక్కచేయకుండా నమ్మిన సిద్ధాంతాల కోసం అవిశ్రాంతంగా పోరాడిన ఏచూరి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటన్నారు. కడప ఉక్కు కోసం జాతీయ స్థాయిలో సైతం ఉద్యమాన్ని ఢిల్లీ వేదికగా నిర్వహించాడన్నారు. జమ్మలమడుగు పాత బస్ స్టాండ్ వద్ద ఉన్న సిపిఎం స్థూపం వద్ద సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులు అర్పిస్తూ మౌనం పాటించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గోపాలదాస్ ఏసుదాసు, పట్టణ కమిటీ సభ్యులు వినయ్, విజయ్, నరేంద్ర, శేఖర్, ఆధాం, బాబు, హుస్సేన్, భీమ పాల్గొన్నారు.

ఉద్యమాల వేగుచుక్క ఏచూరి : యుటిఎఫ్

సీతారాం ఏచూరి పేదల, పీడితుల ఉద్యమాలకు వేగుచుక్క అని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు పేర్కొన్నారు. సీతారాం ఏచూరి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ కడప నగరంలోని యుటిఎఫ్ భవన్‌లో యుటిఎఫ్ జిల్లా శాఖ పక్షాన ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, కార్యదర్శులు సి.వి.రమణ, ఎస్.ఎజాస్ అహ్మద్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, సీనియర్ నాయకులు పి.చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు గాజులపల్లె గోపినాథ్, బత్తుల చంద్రశేఖర్, డి.కిరణ్ బాబు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో ఎస్‌పి తనిఖీ

ప్రజాశక్తి-కడప అర్బన్

నగర శివార్లలోని జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రాన్ని గురువారం ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు తనిఖీ చేశారు. శిక్షణా కేంద్రంలో పోలీస్ సిబ్బందికి ఎలాంటి కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారో, సిబ్బందికి శిక్షణ ఇచ్చే ఫ్యాకల్టీ వివరాలు డి.టి.సి ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. కంప్యూటర్ ల్యాబ్, ప్రిన్సిపల్ కార్యాలయం, పెరేడ్ గ్రౌండ్, జిమ్, తరగతి గదులను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎస్.పి సూచించారు. భవిష్యత్తులో మరింత మెరుగైన విధంగా శిక్షణ కార్యక్రమాలు, భోజన, వసతి ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డి.టి.సి సి.ఐ వినయ్ కుమార్ రెడ్డి, ఎస్.ఐ మరియన్న, సిబ్బంది ఉన్నారు.

వైవీయూలో పోలీస్ అవుట్ పోస్ట్‌ను ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో పోలీస్ అవుట్ పోస్టును ప్రారంభించాలని ఎస్‌పి వి.హర్షవర్ధన్‌రాజుకు గురువారం టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది భద్రత దృష్ట్యా వైవీయూలో పోలీస్ అవుట్ పోస్ట్ ఉండటం శాంతిభద్రతలకు చాలా ముఖ్యమని పేర్కొన్నారు. పెరుగుతున్న విద్యార్థుల సంఖ్య, నేర సంఘటనలు దృశ్య క్యాంపస్‌లో ప్రత్యేక పోలీసు ఉనికిని కలిగి ఉండటం అత్యవసర పరిస్థితులు, సంఘటనలకు సత్వర పరిష్కారం దక్కుతుందన్నారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు భరత్ సింహా, అమృత్, ఫరీద్, అరవింద్, నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి-కాశినాయన : పౌష్టికాహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చునని ఐసిడిఎస్ పోరామిళ్ళ ఇన్‌ఛార్జి సిడిపిఒ లక్ష్మీదేవి అన్నారు. గురువారం మండల పరిధిలోని బాలరాజుపల్లె అంగన్వాడీ కేం ద్రంలో పౌష్టికాహార మహోత్సవాలు నిర్వహించారు. లక్ష్మీదేవి మాట్లా డుతూ గర్భిణులు, బాలింతలు చిరుధాన్యాలు, ఆకుకూరలు, గుడ్లు, పాలు తినటం వలన రోద నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉండ వచ్చన్నారు గర్భిణులు మూడో నెల రాగానే ఆ గ్రామంలోని ఎఎన్ఎం వద్ద పేరు నమోదు చేసుకోవాలన్నారు. రక్త పరీక్షలు చేయించుకొని అవసరమైన మందులు వాడాలన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూప ర్వైజర్ చంద్రకళ, భవ్య, ఆదిలక్ష్మి, సుభాషిని, ఆదిలక్ష్మి, కృష్ణమ్మ, పీరమ్మ, ప్రమీల పాల్గొన్నారు.

డిఆర్‌డిఎలో బదిలీల జోరు

సిఫారసులతో ఇష్టానుసారంగా బదిలీలు
18 ఏళ్లుగా తిష్ట వేసిన ఫెవికాల్ వీరుడు
జూనియర్ అధికారి కేంద్రంగా మంత్రాంగం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలో బదిలీలజోరు కొనసాగుతోంది. ఒకేచోట ఐదేళ్ల విధులు నిర్వహించిన ఉద్యోగులను బదిలీ చేయా లని గైడ్‌లైన్స్ పేర్కొంటున్న సంగతి తెలిసిందే. ఇక్కడ ప్రజాప్రతినిధుల సిఫారసు లెటర్లు ఆధారంగా ఇష్టానుసారంగా బదిలీలు సాగుతుండడం, 18 ఏళ్లుగా ఓఉద్యోగి డిఆర్‌డిఎ జిల్లా కేంద్రంలోనే పాతకుపోయిన నేపథ్యంలో బదిలీల పారదర్శకతపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. డిఆర్‌డిఎ జిల్లా యంత్రాంగం ఉద్యోగుల సీనియారిటీ మొదలుకుని స్పౌస్, ఆరోగ్య పరిస్థితులు ఇతర పారామీటర్ల ఆధారంగా బదిలీల జాబితాను తయారు చేయాలి. అనంతరం డిఆర్‌డిఎ ప్రాజెక్టు ఉన్న తాధికారులు బదిలీల జాబితాను పరిశీలన చేయాలి. కానీ ఇక్కడ ఓ జూనియర్ అధికారి కేంద్రంగా బదిలీల దస్త్రం కలెక్టర్ ఛాంబర్‌కు చేరుకోవడంపై గుసగుసలు వినిపిస్తు న్నాయి. ఎన్‌టిఆర్ భరోసా పింఛన్, ఆసరా, సున్నావడ్డీ, చేయూత, బ్యాంకు రుణాల మంజూరు, స్త్రీనిధి, బీమా, గృహరుణాలు, రైతు ఉత్పత్తి సంఘాలు, తోడు, ఉన్నతి, చేయూత మండల మహిళా మార్టులు మొదలగు విభాగాల్లో వందలాది మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో సుమారు 25 శాతం మంది ఉద్యోగులు ఐదేళ్లు, మూడేళ్లు ఒకేచోట పని చేసిన ఉన్నట్లు ఓ అంచనా. ఇటువంటి ఉద్యోగులను బదిలీ చేయడంలో డిఆర్‌డిఎ అధికార యంత్రాంగం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందనే విమర్శ పెద్ద ఎత్తున వినిపిస్తోంది.

సిఫారసులకే పెద్దపీట

డిఆర్‌డిఎలో సిఫారసు లెటర్లకు పెద్దపీట వేసినట్లు కనిపిస్తోంది. ఐదేళ్లు ఒకేచోట విధులు నిర్వహించిన ఉద్యోగులకు బదిలీ తప్ప డం లేదు. ప్రజాప్రతినిధుల సిఫారసు లెటర్లు కలిగిన ఉద్యోగులకు బదిలీల విషయంలో ఎటు వంటి ఇబ్బందులు లేవు. కానీ సిఫారసు లెటర్లు లేని సీనియర్ ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది. జూనియర్ ఉద్యోగుల పైరవీలే ఆందోళనకు కారణమని తెలుస్తోంది. ప్రజా ప్రతినిధుల సిఫారసు లెటర్ల కారణంగా సీనియర్, జూనియర్ అనే తేడా లేకుండా ఇష్టానుసారంగా బదిలీల ప్రహసనం సాగిస్తు న్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇందులో మహిళా ఉద్యోగుల బదిలీల విషయంలో కూర్పు కుదరకపోవడంతో తలపట్టుకుని కూర్చున్నట్లు తెలిసింది. కలెక్టర్ ఛాంబర్‌కు ఫైలు వెళ్తే బదిలీల్లో స్పష్టత వస్తుందనే ఉద్దేశంతో ముందుకెళ్లినట్లు తెలుస్తోంది.

కదలడు..వదలడు : డిఆర్‌డిఎ ఫైనాన్స్ విభాగంలో 18 ఏళ్లుగా ఓ ఫెవికాల్‌వీరుడు తిష్ట వేసుకుని కూర్చోవడంపై సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది. తాజా బదిలీల్లోనైనా ఇతరులకు అవకాశం వస్తుందని ఆశించిన వారికి నిరాశే ఎదురైంది. డిఆర్‌డిఎ ఉన్నతాధికారుల సహకారంతో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ఫార్మాట్లలో సీనియారిటీని తారుమారు చేసుకుని డిఆర్‌డిఎలోనే పాతకుపోయాడనే విమర్శలు పెద్దఎత్తున ఉన్నాయి. ఆన్‌లైన్‌ను గమనిస్తే 2023 నుంచి కొనసాగుతున్నట్లు చూపిస్తుం డడం గమనార్హం. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ఫార్మాట్ల మాయాజాలం కారణంగా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. 2006 నుంచి 2024 వరకు సుమారు 18 ఏళ్లుగా కదలడం లేదనే వాదన వినిపిస్తోంది. గత కొన్నేళ్లుగా సదరు ఉద్యోగి సంతకం చేసిన ఫైళ్లను చూస్తే వాస్త వాల లోగుట్టు వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై డిఆర్‌డిఎ పీడిని ఫోన్‌లో సంప్రదించగా అందుబాటులోకి రాకపోవడం గమనార్హం.

ఆడిటర్స్ సమస్యల పరిష్కారానికి కృషి

ఎపిటిపిసిఎ రాష్ట్ర ముఖ్య సలహాదారు షరీఫ్‌ఖాన్



మాట్లాడుతున్న రాష్ట్ర ముఖ్య సలహాదారు షరీఫ్‌ఖాన్

ప్రజాశక్తి-కడప అర్బన్

రాష్ట్రంలో ఆడిటర్స్, టాక్స్ ప్రాక్టీ షనర్స్, కన్సల్టెన్సీ ఎదుర్కొంటున్న సమస్యలను పరి ష్కరించాలని ఆంధ్రప్రదేశ్ టాక్స్ ప్రాక్టీషనర్స్ కన్సల్టెన్సీ అసోసియేషన్ ముఖ్య సలహాదారు పఠాన్ షరీఫ్‌ఖాన్ కోరారు. గురువారం శ్రీనివాస రెసి డెన్సిలో వైయస్సార్, అన్నమయ్య జిల్లాల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో షరీఫ్‌ఖాన్ మాట్లాడుతూ అసోసియేషన్ భవన నిర్మాణానికి జిల్లాలలో ఐదు సెంట్ల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఇళ్ల స్థలాలు లేని ఆడిటర్లకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని కోరారు. ఆడిటర్ లేనిదే ప్రభుత్వానికి ఆదాయం లేదని తెలిపారు. ఇన్‌కం టాక్స్‌పై అవగాహన కోసం ప్రతినెల కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు శ్రీని వాసరావు మాట్లాడుతూ ఐకమత్యంగా ఉంటే సమస్యలు పరిష్కారం అవుతాయని, అధికారము సాధించేందుకు వీలవుతుందని తెలిపారు. అందుకే అసోసియేషన్ అవసరమని చెప్పారు. ఇన్‌కం టాక్స్ రిటర్న్ నవంబరు, డిసెంబరు వరకు పొడిగించాలని కోరతామన్నారు. కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో వరదలు వచ్చి ప్రజా జీవితాన్ని అతలాకుచలం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు ఉంటే నాయకత్వ దృష్టికి తీసుకురావాలని కోరారు. కోవిడ్ సమయంలో ఎంతోమందిని ఆదుకున్నామని చెప్పారు. కడపలో అసోసియేషన్ భవనం నిర్మిస్తే రూ.2 లక్షలు ఇస్తామని ప్రకటించారు. ఆదాయ మార్గాలు పెంచుకోవాలని తెలిపారు. జిల్లా కార్యదర్శి జయకృష్ణ మాట్లాడుతూ అసోసియేషన్ ద్వారా వృత్తి సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. అందుకే అవగాహన సదస్సుల ద్వారా సందేహాలు నివృతి అవుతాయని తెలిపారు. అనంతరం వైయస్సార్, అన్నమయ్య జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా పోసా మల్లికార్జున, ఉపాధ్యక్షులుగా గండికోట శివకుమార్, కార్యదర్శిగా జయకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శిగా వడ్డీ నాగరాజు, అష్రఫ్ అలీఖాన్, పఠాన్ తౌహీద్‌ఖాన్, కోశాధికారిగా శ్రీనివాసులు, ఇసి మెంబర్స్ ఎన్నుకున్నారు. అనంతరం సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు, నూతన కమిటీని అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు వరదరాజులు, చంద్రశేఖర్, శివకుమార్, గౌరవాధ్యక్షులు కుమార్, చంద్రమౌళి, శ్రీనివాసరావు, సత్యనారాయణ రాజు, ఆదినారాయణరెడ్డి, ఆడిటర్స్, టాక్స్ ప్రాక్టీషనర్స్, లయన్ పఠాన్ మన్సూర్ అలీఖాన్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



ప్రకాష్‌రావును సన్మానిస్తున్న ప్రిన్సిపల్

డేటా సైన్స్‌పై అవగాహన

ప్రజాశక్తి-కడప అర్బన్

నేటి కాలంలో సమాజానికి డేటా సైన్స్, మిషన్ లెర్నింగ్ అనేవి అత్యంత ఆవశ్యకమైనవని ఇండి యన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్‌కి చెందిన ప్రొఫెసర్ బి.ఎల్.ఎస్.ప్రకాష్‌రావు అన్నారు. గురువారం ఆర్ట్స్ కళాశాలలో ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్, ఇండియన్ సొసైటీ ఫర్ ప్రాబబిలిటీ అండ్ స్టాటిస్టిక్స్ సంయుక్త ఆధ్వర్యంలో డేటా సైన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ అంశం మీద వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతికత విస్తరించే కొద్దీ జనాభా పెరుగుదలకు అనుగుణంగా స్టాటిస్టిక్స్, ఇతర సాంకేతిక మాధ్యమాల అవసరం కూడా విపరీతంగా పెరుగుతుందని తెలిపారు. ఇండియన్ సొసైటీ ఫర్ స్టాటిస్టిక్స్ సంస్థ గౌరవాధ్యక్షులు పి.రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఆధునిక కాలంలో ఎన్నో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే సబ్జెక్ట్ స్టాటిస్టిక్స్ అని పేర్కొన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ ఇలాంటి అవకాశాలు అందిపుచ్చుకుని వేగంగా ఎదిగేందుకు స్టాటిస్టిక్స్ వంటి సబ్జెక్ట్స్, ఐఎస్ఎస్, ఐఎస్పిఎస్ వంటి సంస్థలు ఉపయోగపడతాయన్నారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రిటైర్డ్ ఐఎఎస్ అధికారి, ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన ప్రాంతాల నుంచి వచ్చిన వారికి ఈ కళాశాల ఒక కల్పవృక్షమని ఇలాంటి కళాశాలలో చదువుకోవడం పూర్వజన్మ సుకృతమని చెప్పారు. ఇక్కడ చదువుకోవడం ద్వారానే మాలాంటి ఎందరో అత్యున్నత సాయికి వెళ్లారన్నారు. ఎన్ఎస్ఎస్ఒ డైరెక్టర్ ఎఎస్ మల్లేశ్వరరావు విద్యార్థుల ఉద్దేశించి స్టాటిస్టిక్స్ సబ్జెక్ట్ అధ్యయనం చేయడం వల్ల ప్రభుత్వ ఉద్యోగాల అవకాశాల అపారంగా ఉన్నాయన్నారు. కార్యక్రమం అనంతరం రిటైర్డ్ ఐఎఎస్ ఆఫీసర్ ప్రభాకర్ రెడ్డికి, రిటైర్డ్ ప్రొఫెసర్ ప్రకాష్ రావు, ఎన్ఎస్ఎస్ఒ డైరెక్టర్ ఎఎస్ మల్లేశ్వరరావుకి ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్‌కు రూ.5 లక్షలు డిడి అందజేత

ప్రజాశక్తి-కడప అర్బన్ : విజయవాడలో మంత్రి నారా లోకేష్‌కు కడప నియోజకవర్గ టిడిపి నాయకులు వరద బాధితుల సహాయార్థం రూ.5 లక్షల డిడిని అందజేశారు. గురువారం టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధికి చెక్కు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ టి.కృష్ణారెడ్డి, ఎద్దుల శంకర్, కర్నాటి అమరనాథ రెడ్డి, ఆకుల బాలకృష్ణ, జానకిరామ్, శశి కుమార్, మదన, రమేష్ పాల్గొన్నారు.



లోకేష్‌కు డిడి అందజేస్తున్న టిడిపి నాయకులు


మాట్లాడుతున్న ఎంపిడిఒ కృష్ణమూర్తి

విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి - సింహాద్రిపురం

ప్రతి విద్యార్థి విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలని, అప్పుడే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎంపిడిఒ కృష్ణమూర్తి పేర్కొన్నారు. గురువారం మండలంలోని గురజాల జడ్పీ హైస్కూల్లో మండలస్థాయి క్రీడా పోటీలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపిడిఒ మాట్లాడుతూ క్రీడల్లో రాణించడం వల్ల స్పోర్ట్స్ కోటా ఆధారంగా మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. గత ఏడాది ఇదే పాఠశాలలో చదివిన ఓ విద్యార్థి స్పోర్ట్స్ కోటా ఆధారంగా ట్రిపుల్‌ఐటిలో సీటు వచ్చిందన్నారు. ఎంఇఒ ఓబులేసు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సర్వ సాధారణమన్నారు. సర్పంచ్ రామశేఖర్, టిడిపి నాయకులు వాసుదేవ రెడ్డి, మురళీ మోహన్, సురేష్‌రెడ్డి, ఎంఇఒ-2 శారద, ప్రధానో పాధ్యా యుడు విజయ భాస్కర్‌రెడ్డి, కో-ఆర్డినేటర్ విక్టర్, ఉపాధ్యాయులు విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

పసుపు సాగులో యాజమాన్య పద్ధతులపై శిక్షణ

ప్రజాశక్తి - మైదుకూరు


మాట్లాడుతున్న శాస్త్రవేత్త డాక్టర్ బాలకృష్ణ

పసుపు సాగులో మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమాన్ని మండల పరిధిలోని వనిపెంట కృషి విజ్ఞాన కేంద్రంలో గురువారం నిర్వహించారు. శిక్షణలో భాగంగా సీనియర్ శాస్త్రవేత్త, కెవికె అధిపతి డాక్టర్ ఎం.బాలకృష్ణ పసుపు సాగులో నేల రకాలు, నేల తయారీ విధానం, విత్తన శుద్ధి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. విత్తనం నాటే పద్ధతులపై అవగాహన కల్పించారు. విస్తరణ విభాగ శాస్త్రవేత్త డాక్టర్ విద్యారాణి పసుపులో వచ్చే చీడపీడలు, తెగుళ్లు వాటి యాజమాన్యంపై రైతులకు వివరించారు. కార్యక్రమంలో గృహ విజ్ఞాన విభాగాధిపతి డాక్టర్ బి.ఎస్.కాంతి, ఎఫ్‌పిఒ చైర్మన్ బాల నరసింహారెడ్డి పసుపు పంటపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌జెయుకెటి రిజిస్ట్రార్‌గా అమరేంద్ర కుమార్ సండ్ర

ప్రజాశక్తి - వేంపల్లె



ఆర్జీయుకెటి యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా ఆర్కే వ్యాలీ క్యాంపస్ సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో పనిచేస్తున్న ప్రొఫెసర్ అమరేంద్ర కుమార్ సండ్రను వైస్ ఛాన్సలర్ విజయ్ కుమార్ నియమించారు. అమరేంద్ర కుమార్ సండ్రా 2016లో సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటిలో చేరారు. అనంతరం 2021లో ప్రొఫెసర్‌గా ఉద్యోగోన్నతి పొందారు. ఆర్కేవ్యాలీ క్యాంపస్‌లో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, పరిపాలనాధికారిగా పని చేసి ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటి డైరెక్టర్‌గా కూడా పని చేశారు. 2024 అడ్మిషన్ల కన్వీనర్‌గా వ్యవహరించారు. ఎల్‌అండ్‌టి, జిఎంఆర్, హెచ్‌పిసిఎల్ రోడ్ డిజైన్ ఎక్స్‌పర్ట్‌గా కూడా వ్యవహరించారు. ఆర్జీయుకెటి పరిధిలోని నాలుగు ట్రిపుల్‌ఐటిలకు రిజిస్ట్రార్‌గా నియమించడంతో అధికారులు, అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.


తీవ్రంగా గాయపడిన పశువులు

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పశువులకు గాయాలు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని నాగులపల్లి గ్రామంలో బుధవారం అర్ధరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఏడు పశువులు గాయపడ్డాయి. వాటికి చర్మం కాలిపోయి బలమైన గాయాలయ్యాయి. బాధితుడు లక్ష్మిరెడ్డి రామకృష్ణారెడ్డి వివరాల ప్రకారం.. పశువుల పాకలో ప్రతిరోజూ మాదిరిగానే గేదెలు, దూడలను కట్టి ఉంచారు. పశువులకు దోమలు కుట్టకుండా ఫ్యాను, లైటు వసతి ఏర్పాటు చేశారు. దురదృష్టవశాత్తూ విద్యుత్ వైర్లు, షార్ట్ సర్క్యూట్ జరిగి కాలిపోయి పశువుల మీద పడటంతో వాటి చర్మం పూర్తిగా కాలింది. రెండు పశువులు అధిక వేడికి తట్టుకోలేక తాళ్లు తెంచుకొని బయటకు వచ్చాయి. గమనించిన చుట్టుపక్కల ప్రజలు వెంటనే మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. పశువులను బయటకు తీసుకువచ్చి పశువైద్య సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వీటిలో ఒకటి చూడి పశువు ఉన్నట్లు వైద్య సిబ్బంది గుర్తించారు. పశువులకు పూర్తిగా చర్మం కాలిపోవడంతో వైద్య సేవలు అందిస్తున్నారు. పశువులు ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడడంతో రైతు ఊపిరి పీల్చుకున్నాడు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

ఊపిరి పీల్చుకున్న తల్లిదండ్రులు, యాజమాన్యం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

మండల పరిధిలోని గండికోట ఘాట్‌లో గురువారం ఉదయం ఒక ప్రయివేటు హైస్కూల్ బస్ అదుపు తప్పింది. బస్సు డ్రైవర్ చాకచక్యంతో ప్రమాదం త్రుటిలో తప్పింది. వివరాల్లోకి వెళితే.. జమ్మలమడుగు పట్టణంలోని సరస్వతి హైస్కూల్ అలియాస్ చల్లపల్లి హైస్కూల్ బస్సు గండికోట కొట్టాల పల్లెకు వెళ్లి విద్యార్థులను ఎక్కించుకొని తిరిగి వస్తుండగా... గండికోట దగ్గర అభయాంజనేయ స్వామి దేవాలయం దాటిన తర్వాత ఒక్క సారిగా బస్సు అదుపుతప్పింది. వెంటనే డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి కుడి వైపుకు బస్సును తిప్పడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. కుడివైపునకు కాకుండా ఎడమకు బస్సు తిప్పి ఉంటే మైలవరం ప్రాజెక్టు వద్దకు వచ్చి పడేది. బస్సులో దాదాపు 25 మంది విద్యార్థులు ఉన్నట్లు సమాచారం. ఎలాంటి దెబ్బలు తగలకుండా బయట పడడంతో అటు విద్యార్థుల తల్లిదండ్రులు, ఇటు యాజమాన్యం ఊపిరి పీల్చుకున్నారు. ఏదేమైనా స్కూల్ బస్సులను పూర్తి కండిషన్‌లో పెట్టుకోవాలని, లేకపోతే ప్రమాదం జరిగిన తర్వాత ఏమి చేయలేమని సంఘటనాస్థలానికి చేరుకున్న పలువురు సూచిస్తున్నారు.


గండికోట రోడ్డులో అదుపు తప్పిన బస్సు

అధ్వానం.. రోడ్ల దుస్థితి

అసంపూర్తిగా వివి కొట్టాలు-వడియరాజుపేట రోడ్డు నిర్మాణం.. దెబ్బతిన్న భవాని నగర్-చియ్యపాడు రోడ్డుతో రైతులు, ప్రజల ఇక్కట్లు


వివి కొట్టాలు వద్ద అసంపూర్తిగా ఉన్న రహదారి

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని వివి కోటాలు-వడియరాజుపేట గ్రామాల మధ్యలో అసంపూర్తిగా ఉన్న రహదారిని నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. పదకొండేళ్ల క్రితం ఈ మార్గాన రోడ్డు నిర్మాణం చేపట్టారు. అయితే వివి కొట్టాలు వద్ద రహదారి నిర్మాణంలో సమస్య ఏర్పడడంతో మధ్యలో రోడ్డు నిర్మాణం చేపట్టలేదు. మిగిలిన ప్రాంతాన్ని పూర్తిగా రోడ్డు నిర్మాణం చేపట్టారు. కేవలం 50 మీటర్ల పొడవు మాత్రమే రోడ్డు నిర్మాణం పెండింగ్‌లో ఉంది. దీంతో వాహనాలు ప్రయాణించేందుకు ఇబ్బందికరంగా మారింది. వర్షాకాలం పూర్తిగా ప్రయాణానికి వీల్లేకుండా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అసంపూర్తి రోడ్డును పూర్తి చేస్తే ఈ ప్రాంత ప్రజలకు మేలు జరుగుతుంది. ఈ మార్గాన వివి కొట్టాలు, వడియరాజుపేట, సోమాపురం, శ్రీరామ్ నగర్, ఎస్సీ కాలనీ, సిద్ధారెడ్డిపల్లె, నాగాయ పల్లి, మొల్రాయపల్లి గ్రామాల ప్రజలు మైదుకూరు-ప్రొద్దుటూరు ప్రధాన రహదారిపై ప్రయాణిస్తుంటారు. ఇప్పటికైనా ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రోడ్డును పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

దెబ్బతిన్న చియ్యపాడు-భవాని నగర్ రోడ్డు

మండల పరిధిలోని భవాని నగర్-చియ్యపాడు గ్రామాల మధ్య ఉన్న పంటపొలాల రోడ్డు చాలా అధ్వానంగా ఉంది. గతంలో ఈ మార్గాన ఆర్టీసీ బస్సు ప్రయాణించేది. ప్రస్తుతం ఈ మార్గాన బస్సు నిలిపేశారు. అయితే రెండు మూడు చోట్ల రోడ్డు పూర్తిగా దెబ్బతిని చాలా అధ్వానంగా తయారైంది. పంటపొలాలలోని నీరు వెళ్లేందుకు కల్వర్టు లేక గుంతలు ఏర్పడ్డాయి. ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లేందుకు అవకాశం లేదు. ఈ మార్గాన గ్రామానికి చెందిన రైతులు నిత్యం ప్రయాణిస్తుంటారు. వ్యవసాయ కార్యకలాపాలు పూర్తిగా ఈ దారి వెంట వెళ్లాల్సి ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మతులు చేస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది.


దెబ్బతిన్న పంటపొలాల రహదారి

పేదల ఇళ్ల నిర్మాణాలపై ప్రభుత్వాలు నిర్లక్ష్యం


ఆగిపోయిన ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

వైసిపి, టిడిపి ప్రభుత్వాల నిర్లక్ష్యంతో పేదల ఇళ్ల నిర్మాణ కార్యక్రమం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి తెలిపారు. గురువారం వేంపల్లెలో రాజీవ్ నగర్ కాలనీ సమీపంలో ఉన్న జగనన్న ఇళ్ల నిర్మాణ కాలనీలను కాంగ్రెస్ నాయకులతో కలిసి తులసిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూడు, గూడు, గుడ్డ మానవుని కనీస అవసరాలు అన్నారు. ఇల్లు కట్టి చూడు, పెళ్లి చేసి చూడు అనే సామెత పెద్దలు చెప్పారన్నారు. సొంత ఇల్లు కట్టుకోవడం సామాన్యునికి ఎంత కష్టమో జగనన్న కాలనీలను చూస్తే తెలుస్తుందన్నారు. 50 ఏళ్ల కిందటే 1975లో నాటి భారత ప్రధాని, కాంగ్రెస్ అగ్రనేత ఇందిరా గాంధీ 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం కింద అందరికీ ఇల్లు సూత్రాన్ని చేర్చి పేదలకు ఇళ్ల నిర్మించి ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. అప్పటి నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పేర్లతో పేదలకు ఇళ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. 2004 నుంచి 2014వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాలు 60 లక్షల ఇళ్లు పేదలకు నిర్మించారన్నారు. తర్వాత అధికారంలోకి వచ్చిన టిడిపి, వైసిపి ప్రభుత్వాలు ఈ పథకాన్ని నిర్లక్ష్యం చేశాయని మండిపడ్డారు. ప్రత్యేకించి జగన్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. వన్ టైం సెటిల్మెంట్ పేరుతో అప్పటికే నిర్మించి ఇచ్చిన ఇళ్లపై రూ.5వేల కోట్లు పేదల నుండి వసూలు చేసిందని చెప్పారు. 5 ఏళ్లలో 25లక్షల ఇళ్లు నిర్మిస్తామని మ్యానిఫెస్టోలో చెప్పి కేవలం లక్ష ఇళ్లు కూడా నిర్మించలేదని తులసిరెడ్డి విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చే రూ.1.80లక్ష లబ్ధిదారులకు ఏ మాత్రం సరిపోవడం లేదన్నారు. వివిధ నిర్మాణ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. అర్హత కలిగిన వారికి ఇంటిని మంజూరు చేసి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమర్‌నాథ్ రెడ్డి, రామకృష్ణ, ఉత్తన్న, సుబ్బరాయుడు, వెంకటేశు, నాగరాజు, వినయ్ పాల్గొన్నారు.

పోషకాహారంతో మెరుగైన ఆరోగ్యం


ఖాజీపేట : పోషకాహారం గురించి వివరిస్తున్న జహరాబి

ప్రజాశక్తి - ఖాజీపేట

అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను బాలింతలు, గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని శిశు సంక్షేమ శాఖ పర్యవేక్షకురాలు జాహరాబి పేర్కొన్నారు. మండల పరిధిలోని చెముళ్లపల్లె పంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో గురువారం పోషకార మాసోత్సవాల సందర్భంగా పౌష్టికాహార ఆవశ్యకత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పౌష్టికాహారం తప్పక తీసుకోవాలని, అప్పుడే గర్భిణులు, బాలింతలు, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. కార్యక్రమంలో వైద్య విస్తరణ అధికారి నాగభూషణం, అంగన్వాడీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

చాపాడు : పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్యకర ఉపయోగాలున్నాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి తెలిపారు. పోషక వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని నరహరిపురం అంగన్వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషక విలువలు ఉన్న పప్పు దినుసులు, ఆకుకూరలు, కూరగాయలు క్రమం తప్పకుండా గర్భిణులు, బాలింతలు తీసుకోవాలన్నారు. బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. కార్యక్రమంలో జీఎంఎస్ కే నసీమూన్, అంగన్వాడీ కార్యకర్త ముని ప్రవీణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

చక్రాయపేట : పుట్టిన బిడ్డకు తల్లి ముర్రిపాలు ఎంతో శ్రేయస్కరమని చక్రాయపేట సెక్టార్ సూపర్ వైజర్ నాగ సుభాషిణి పేర్కొన్నారు. ఇసుక చింతలపల్లె, తిమ్మారెడ్డిగారి పల్లె అంగన్వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ నాగసుభాషిణి ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలను పురస్కరించుకుని కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పలు సూచనలు చేశారు. ఆకుకూరలు, కూరగాయలు, జొన్నలు, గుడ్డు, మాంసాహార పదార్థాలు, బెల్లం, ఖర్జూరం వంటి వాటిని ప్రతి రోజు ఆహారంలో తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చక్రాయపేట పిహెచ్‌సి హెల్త్ మేల్ అసిస్టెంట్ రామచంద్రారెడ్డి, ఎఎన్‌ఎం మెహరాజ్, జిఎంఎస్ కె మెఘాలత, అంగనవాడీ టీచర్లు రాణిదేవి, వసంత దేవి, గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల తల్లులు, ప్రజలు పాల్గొన్నారు.



మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థుల ర్యాలీ

మాదకద్రవ్య రహిత సమాజం కోసం కృషి చేయాలి

ప్రజాశక్తి - వేంపల్లె

మాదకద్రవ్య రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు కోరారు. స్థానిక వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ యూనిట్, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో మాదకద్రవ్యాల నిర్మూలనపై వేంపల్లెలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పానీయాలు, గంజాయి, కొకైన్ వల్ల కలిగే దుష్ఫలితాలను వివరించారు. మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులు నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎన్‌జిఒ నాయకులు సుబ్బయ్య, శంకర్, విజయ్‌కుమార్, వీర నరేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఓబుల్‌రెడ్డి, మల్లేశ్వరమ్మ, డాక్టర్ నాగలక్ష్మిదేవి, పీడీ తేజేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

వైసిపి అక్రమాల వల్లే బుడమేరుకు వరద

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

బుడమేరు వరదకు అసలు కారణం వైసిపి నాయకుల అక్రమాలేనని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. స్థానిక నెహ్రూ రోడ్డు టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బుడమేరు పొంగి పొర్లడానికి ఆక్రమణలే కారణమన్నారు. సీఎం చంద్రబాబు పది రోజులు బస్సులో పడుకొని సహాయక చర్యల్లో స్వయంగా పాల్గొన్నారని తెలిపారు. నిరంతరం అప్రమత్తతతో అధికారులచే పరిస్థితులను చక్కదిద్దే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. ఒక్క వైసిపి నేత కూడా వరద సహాయ చర్యలు చేసిన పాపన పోలేదన్నారు. నాగార్జున, శ్రీశైలం, పులిచింతల వంటి ప్రాజెక్టులు కూడా జలకళను సంతరించుకున్నాయన్నారు. త్వరలో రూ.15 కోట్లతో అభివృద్ధి పనులు చేపడతామని ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ముక్తియార్, టిడిపి నాయకుడు ఇవి సుధాకర్‌రెడ్డి, ఘంటసాల వెంకట్వేశ్వర్లు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రజలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా టిబి సమన్వయకర్త శంకర్, టిబి సూపర్వైజర్ రాజారత్నం సూచించారు. యుపిహెచ్‌సి టిబి రోడ్డు పరిధిలోని ఆరు సచివాలయాల పరిధిలో గురువారం క్షయవ్యాధి నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. అడల్ట్ బిసి వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిబి నివారణకు ముందు జాగ్రత్త చర్యల్లో మొదటి విడతలో భాగంగా మధుమేహవ్యాధి గ్రస్తులకు 60 ఏళ్లు పైబడిన వారికి 18 మందికి వ్యాక్సిన్ వేశామన్నారు. కార్యక్రమంలో సిఇఒ సుబ్బారెడ్డి, టిబిహెచ్‌వి సిద్దారెడ్డి, ఎఎన్‌ఎంలు రెబక, జ్యోతి, ఆశాలు పాల్గొన్నారు.


అడల్ట్ వ్యాక్సిన్ వేస్తున్న ఎఎన్ఎం


నృత్యం చేస్తున్న చిన్నారులు, బహుమతులు ప్రదానం చేస్తున్న సుబ్బారెడ్డి

ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జమ్మలమడుగు ఈడిగపేట వీధి, వరదప్ప వీధి, పూరేటి వీధిలో ఏర్పాటు చేసిన గణపతి మండపాల వద్ద శ్రీ సాయి ప్లే స్కూల్, సాయిబాబా ప్రైమరీ స్కూల్ విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. చిన్న పిల్లలు చక్కటి ప్రతిభను కనబరిచారు. వీరికి వినాయక ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన బహుమతులను ముఖ్యఅతిథిగా స్థానిక వివేకానంద జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు గురుకుమార్ మాట్లాడుతూ సాయి ప్లే స్కూల్, సాయిబాబా ప్రైమరీ స్కూల్ యాక్టివిటీస్ చాలా ఉన్నతమైన విలువలతో, చక్కటి అభినయం కనబరిచారన్నారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల కరస్పాండెంట్, డైరెక్టర్ ఉషాదేవిని, ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు.

గొందిపల్లెలో రూ.50,500 పలికిన లడ్డూ

వేముల : మండలంలోని గొందిపల్లె గ్రామపంచాయితీలోని వినాయక నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో రూ.50,500కు టిడిపి యువత మండల అధ్యక్షుడు ఆసం విశ్వేశ్వర్‌రెడ్డి దక్కించుకున్నారు.

అన్నదానం గొప్ప పుణ్యకార్యం

ప్రజాశక్తి - కడప సిటీ



అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమని ఎర్రబోయిన రమాదేవి, ఎర్రబోయిన సాయి గణేష్, ఎస్. బాల సుబ్రమణ్యం, ఎస్ శిల్ప, జగన్, బిందు, నవీన్‌కుమార్, సాయి పేర్కొన్నారు. పండుగలు, మహనీ యుల జయంతి, వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పేద, అనాథలు, అభాగ్యుల ఆకలి తీర్చాలని వారు సూచించారు. ఎర్రముక్కపల్లి కొత్త శివాలయం వీధిలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహ నిమజ్జనం సందర్భంగా గురువారం భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శాంతి, సామరస్యాలతో పండుగలు నిర్వహించుకుని, ఆ సందర్భంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, ఇది ఎంతైనా అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో వై.సాయిబాబ, వై.సుబ్బరాయుడు, భారతి, ఎస్.యశ్వంత్, చక్రధర్ రెడ్డి, బద్రీనాథ్, నిశాంత్, రాహుల్ రెడ్డి, తోగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం నాయ కులు కళ్యా సుధాకర్, పల్లా నరసింహారావు, టేకూరి సుదర్శన్, పల్లా బాల చౌడన్న, చౌడం సూరిబాబు, సుంకర రామచంద్రుడు, కందికండి రమేష్ బాబు, బొలిశెట్టి వెంకటస్వామి, పల్లా మురళీకృష్ణయ్య, 21 డివిజన్ కార్పొరేటర్ మోతు కూరు సుజాత, మోతుకూరు సుబ్బరాయుడు, వెలిగండ్ల సుబ్బరాయుడు, వెలి గండ్ల సుబ్బయ్య, టేకూరి పుష్పాంగధ, కాల్వ వాగేష్, కాల్వ ప్రభావతి, టేకూరి వేదవతి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

కడప అర్బన్ : నగరంలోని శారదా నిలయం హైస్కూల్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక ఉత్సవాల్లో మారెళ్ల సత్యనారాయణ జ్ఞాపకార్థం గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి 28వ డివిజన్ టిడిపి ఇన్‌ఛార్జి గాజులపల్లె రాఘవేంద్ర ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ 9వ వార్షికోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆదివారం నిర్వహించే నిమజ్జన కార్యక్రమంలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మారెళ్ల సాయి ఆంజనేయులు, సాయి ఆంజనేయులు, భరత్, రఘురాం, దేవినేని వెంకటేష్, యువత పాల్గొన్నారు.

బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తులసి నాగప్రసాద్ హెచ్చరించారు. స్థానిక పోలీస్‌స్టేషన్లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని అంకాలమ్మ గూడూరులో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న గంగాధర్‌రెడ్డిని అరెస్ట్ చేసి, 27 బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. మండలంలో మట్కా, గ్యాంబ్లింగ్ నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం గురజాల క్రాస్ రోడ్‌లో వాహనాల తనిఖీ చేసి రికార్డు లేని వారికి జరిమానా విధించారు.

ముద్దనూరు పోలీసుస్టేషన్‌లో 12 మంది బదిలీ

ముద్దనూరు : ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీలల్లో భాగంగా ముద్దనూరు పోలీసుస్టేషన్‌లో 12మంది బదిలీ అయినట్లు సిఐ దస్తగిరి తెలిపారు. ఇందులో ఇద్దరు ఎఎస్ఐలు, నలుగురు హెడ్ కానిస్టేబుళ్లు,ఆరు మంది కానిస్టేబుళ్లు బదిలీ అయినట్లు సిఐ చెప్పారు.

రూ.1.75 కోట్లు పలికిన ఎగ్జిబిషన్ నిర్వహణ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

దసరా ఉత్సవాల్లో రెండవ మైసూరుగా పేరుగాంచిన ప్రొద్దుటూరులో ఎగ్జిబిషన్‌ను నిర్వహించేందుకు వేలం పాట ద్వారా చలపతి దక్కించుకున్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. 18శాతం జిఎస్‌టితో కలిపి రూ.కోటి20లక్షలతో సర్కారువారి పాట మొద లైంది. 18మంది పాట దారులు పాల్గొనగా రూ. కోటి75 లక్షలతో ఆర్.వి. చలపతి దక్కించుకున్నారు. అక్టోబర్, నవంబర్ నెలల్లో దసరా నవరాత్రుల ప్రారంభ తేదీ నుండి 45 రోజుల పాటు ఎగ్జిబిషన్ నిర్వహించేందుకు పుర పాలక సంఘం పరిధిలోని అనిబిసెంట్ పురపాలక ఉన్నత పాఠశాలలోని ఖాళీ స్థలాన్ని వినియోగించుకోవలసి ఉంటుంది.